క్లుప్తంగా

రద్దయిన రైళ్లను పునరుద్ధరించాలి

కారేపల్లి: మణుగూరు–విజయవాడ, మణుగూరు–కొల్హాపూర్ రైళ్లను పునరుద్ధరించాలని, స్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్‌ను తిరిగి ప్రారంభించాలని కారేపల్లి రైల్వేస్టేషన్ రైల్వే కాన్సిలేటీవ్ మెంబర్లు తురక నారాయణ, తాళ్లూరి రాంబాబులు రైల్వేస్టేషన్ మాస్టర్ పిడమర్తి ప్రసాద్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో రద్దయిన రైళ్లను పునరుద్ధరిస్తే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌలభ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, తురక రవి, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

తల్లాడ: తల్లాడ మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా కె.శ్రీకాంత్, బి.సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన యూటీఎఫ్ మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైక్ చోరీ

సత్తుపల్లిటౌన్: ఇంటి వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన ఆదివారం సత్తుపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సిద్దారంరోడ్‌లో నివాసం ఉంటున్న కొంద్రు శ్రీకాంత్ తన టీఎస్ 04 ఈఎల్ 8008 నంబర్‌గల పల్సర్ బైక్‌ను ఇంటి ఎదుట శనివారం రాత్రి పార్కింగ్ చేశాడు. ఆదివారం ఉదయం లేచి చూడగానే బైక్ కనబడలేదు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎంఎస్‌ఎంఈ ఉపాధ్యక్షుడికి సత్కారం

సత్తుపల్లిరూరల్: రాష్ట్ర మైక్రోస్మాల్ అండ్ మీడియం ఇండస్ట్రీస్(ఎంఎస్‌ఎంఈ) ఉపాధ్యక్షుడిగా నియమితులైన గంగారం గ్రామానికి చెందిన ప్రముఖ పంచాంగకర్త పెద్దింటి సూర్యనారాయణమూర్తిని తెలంగాణ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించేందుకు యువతకు తగిన ఆర్థిక సాయం అందించేలా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు కొడిమెల అప్పారావు, ఊట్కూరి వినోదరావు, మాదిరాజు పుల్లారావు, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నదానం

ఎర్రుపాలెం: నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం బేతనీయ చర్చిలో పలువురు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ కోట ఆదాం ఎలీషా ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల లక్ష్మణరావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, లింగాల నాగేశ్వరరావు, దేవరకొండ శ్రీనివాసరావు, షేక్ షాబాష్, వెంకటేశ్వర్లు, సరోజిని, తదితరులున్నారు.

రజక సంఘం అధ్యక్ష ఎన్నికలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం నామినేషన్ల పర్వం చేపట్టారు. విరివాడ నాగభూషణం ప్యానల్ దోబీఘాట్‌లో నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిటీకి దాఖలు చేశారు. గుండాల కృష్ణయ్య, నాగవరపు సుబ్బారావు, కోటా సత్యనారాయణ, పాలకొల్లు రాధాకృష్ణ, పాలకొల్లు శ్రీనివాసరావు, రాచకొండ పాండులు ఎన్నికల కమిటీ సభ్యులుగా వ్యవహరించనున్నారు. పంతంగి నర్సింహారావు, సత్యనారాయణ, కొవ్వూరు మాధవరావు, రాయల సత్యనారాయణ, శ్రీను, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, రత్నాకర్, సాంబశివరావు, సాయిశ్రీను, ఈలప్రోలు రామ్మూర్తి, కోట శేషయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన

మధిర: డ్రైవర్లకు ప్రమాదకరమైన భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) చట్టంలోని సెక్షన్ 104 (2)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆర్టీసీ కార్మికులు మధిర డిపో గేటు వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణ, వెంకన్న తెలిపారు. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

ఏన్కూరు: సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాణోతు దుర్గాప్రసాద్ నాయక్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్‌ను అంగీకరించాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామన్నారు. మూడు బాలాజీ, మూడు నాగరాజు, గుగులోతు బాషింగ్, దేవిలాల్ పాల్గొన్నారు.

చకచకా కంప్యూటరీకరణ

ఆన్‌లైన్‌లో ప్రజాపాలన దరఖాస్తుల నమోదు

- డివిజన్‌లో 95,817 దరఖాస్తులు
- పర్యవేక్షిస్తున్న అధికారులు

సత్తుపల్లిటౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. అభయహస్తం పథకాలకు దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ ప్రక్రియను చేపట్టారు. డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6 వరకు సత్తుపల్లి డివిజన్‌లోని 161 గ్రామసభలు నిర్వహించారు. వీటిలో 95,817 అభయహస్తం దరఖాస్తులు 11,217 ఇతర అవసరాల దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 17లోగా ఈ దరఖాస్తులన్నింటిని ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం నిర్దేశించటంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

శరవేగంగా...

దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేందుకు మున్సిపల్ కార్యాలయంలో 20 కంప్యూటర్లతో ప్రత్యేకంగా నమోదు ప్రక్రియ చేపట్టారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయాలలోనూ కంప్యూటరీకరణ నిర్వహిస్తున్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్ చేసేందుకు ఆయా కార్యాలయాలకు చెందిన కంప్యూటర్లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి కంప్యూటర్లను తెప్పించి వినియోగిస్తున్నారు. కార్యాలయ ఉద్యోగులతో పాటు ఇంజనీరింగ్ విద్యార్థుల సేవలను ఉపయోగిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి వరకు అభయహస్తం దరఖాస్తులను కంప్యూటరీకరణ చేయటంలో నిమగ్నమవుతున్నారు. గంటకు 10 దరఖాస్తులు చొప్పున ఆన్‌లైన్‌కు సమయం పడుతుంది.


సత్తుపల్లి మున్సిపాలిటీలో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ కె.సుజాత

మండలం	అభయహస్తం దరఖాస్తులు	ఇతర దరఖాస్తులు
సత్తుపల్లి మున్సిపాల్టీ	8,649	351
సత్తుపల్లి (మండలం)	14,279	3,056
వేంసూరు	5,067	328
పెనుబల్లి	17,930	2,917
కల్లూరు	21,849	1,354
తల్లాడ	18,043	3,211
మొత్తం	95,817	11,217

ఎక్కువగా మహాలక్ష్మికే..

ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల పేరిట ఐదు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వీటిలో ఎక్కువగా మహాలక్ష్మి పథకానికే మహిళలు దరఖాస్తులు అందించారు. ఆ తర్వాత గృహజ్యోతి, గ్యాస్ రాయితీ, ఇందిరమ్మ ఇళ్లు కోసం ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి.

పొరపాట్లకు తావులేకుండా..



పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా సిబ్బందికి మార్గదర్శకాలు ఇచ్చాం. ఆధార్, రేషన్‌కార్డు, సెల్ ఫోన్ నంబర్లను వెబ్‌సైట్‌లో నమోదు చేసేలా సూచనలు చేశాం. ఎవరు నమోదు చేశారో రికార్డులు నిర్వహిస్తున్నాం. సమాచారం బయటకు వెళ్లకుండా, బయట వ్యక్తులు లోనికి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– అశోక్‌చక్రవర్తి, ఆర్డీఓ, కల్లూరు

చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


మధిరరూరల్: ఏఈని వివరాలు అడుగుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


మధిర: భట్టిని సన్మానిస్తున్న మహిళలు

మధిరరూరల్: మధిర అభివృద్ధికి పాలకవర్గం, ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో పాటు అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధిపై ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భట్టి మున్సిపల్ అధికారులు, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌తో చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... సుందరమైన మధిర నిర్మాణానికి మున్సిపల్ అధికారులు, పాలకవర్గంతో పాటు మధిర అభివృద్ధిని కాంక్షించే ప్రతీ ఒక్కరిని కలుపుకుని ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. మధిర పట్టణానికి బయట నుంచి ఎవరైనా వ్యక్తులు వస్తే పట్టణంలోకి వచ్చేముందు ముఖద్వారం వద్ద రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం ఉండకూడదన్నారు. ముఖ్యంగా స్వచ్ఛతపై శ్రద్ధ పెట్టాలని, ప్రస్తుతం ఉన్న డంపింగ్‌యార్డ్‌ను సాధ్యమైనంత త్వరగా పట్టణానికి దూరంగా తరలించాలన్నారు. డంపింగ్ యార్డ్ పట్టణానికి అతి సమీపంలో ఉండటం వల్ల పారిశుధ్యం లోపిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ ప్రదేశంలో పార్కును నిర్మించాలని మున్సిపల్ ఇంజనీర్ నరేష్ రెడ్డిని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ట్యాంక్ బండ్ వెడల్పు సరిపోవడంలేదని, కనీసం 80 అడుగులకు విస్తరించాలన్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు వినతుల వెల్లువ

మధిర: ప్రజలు, ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మధిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి భారీగా తరలివచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రాలు అందజేశారు. నెల రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భట్టి క్యాంప్ కార్యాలయానికి అభిమానులు పోటెత్తారు. నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు భట్టి విక్రమార్కని కలిసి ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆర్ ఎం.పాషా, ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న నాగేశ్వరరావు


కొణిజర్ల: డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: దశాబ్దాలుగా విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక మదర్‌థెరిస్సా విద్యాలయంలో ఆదివారం జరిగిన మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో మనువాద పోకడలతో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మండల నూనత కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు బాల నాగేశ్వరరావు, గోలి ప్రభాకర్‌రెడ్డి, రమేష్, నిర్మలకుమారి, శ్రీదేవి, ప్రసాద్, ఈశ్వరాచారి, శ్రీనివాసరావు, మురళీమోహన్, తిరుపతిరావు, వెంకటేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యారంగ సంక్షోభాన్ని అరికట్టాలి

కొణిజర్ల: ప్రభుత్వ సర్వీసులో ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టాలని, ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీని చేపట్టి విద్యారంగ సంక్షోభాన్ని అరికట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బస్వాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ కొణిజర్ల మండల జనరల్‌బాడీ మండలాధ్యక్షుడు షేక్ లాల్ సయ్యద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ లాల్‌సయ్యద్, మాదాల ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె.జ్యోతి, జి.జమలయ్య, కోశాధికారిగా నాగేశ్వరరావు, కార్యదర్శులుగా డి.శ్రీనివాసరావు, సీహెచ్ వీరాస్వామి, రమణ, ఎస్వీ నాగమణి, కోటేశ్వరరావు, రామకృష్ణలను ఎన్నుకున్నారు. రిటైర్డు ఉపాధ్యాయులు, పదోన్నతి, బదిలీ అయిన ఉపాధ్యాయులను జ్ఞాపికలతో సత్కరించారు. జిల్లా కార్యదర్శి సుధాకర్, రామకృష్ణ, హెచ్‌ఎంలు రాయల శ్రీనివాసరావు, కృష్ణయ్య, మార్క్, జీడీఎస్‌వీ రమణ, చావా వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, ఉపేందర్, రాములు, పద్మారాణి, హైమారాణి, ఏడునూతల రవి, శైలజ పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

సత్తుపల్లి: బీజేపీ ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల స్థాయిలో సత్తుపల్లిలో నిర్వహిస్తున్న ఖేల్ ఇండియా వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా అశ్వారావుపేట మండలం ఆసుపాక టీంకు ప్రథమ బహుమతిగా రూ.15 వేలు, ట్రోఫీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్ అందజేశారు. ద్వితీయ బహుమతి సత్తుపల్లి మండలం టీంకు బాసారం ద్వితీయ బహుమతి, దమ్మపేట మండలం గుండెపట్వారిగూడెం టీంకు తృతీయ బహుమతి దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, మున్నా మిశ్రా, జోన్నలగడ్డ నరేష్, సురేష్, రఘు, రిషికిషోర్, మధు, సతీష్, రవి, సుధీర్ పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

కల్లూరు రూరల్: ఖరీఫ్‌లో సాగుచేసిన పంటకు వర్షాలు లేక ఎండిపోయిన పంటల రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జ్ మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పోచవరంలో సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సాగర్ డ్యాంలోకి నీరు రాకపోవటంతో సాగు చేసిన పంటకు ఎలాంటి నీటి ఆధారం లేక వేలాది ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు తాతాభాస్కర్‌రావు, మండల కార్యదర్శి వెంకటేశ్వరావు, నరసింహరావు, అంజయ్య, రామనాథం, కృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ఆటల పోటీలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో ఆదివారం డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి ఆధ్వర్యాన ఆర్టీసీ ఉద్యోగుల వనభోజన మహోత్సవం, ఆటల పోటీల కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఉద్యోగులందరూ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. మహిళా ఉద్యోగులు, పురుషులకు వేర్వేరుగా క్రీడలు నిర్వహించి బహుమతులు అందించారు. అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, ఎంఎఫ్ సాహితీ, సూపర్‌వైజర్లు సుబ్బారావు, బాలస్వామి, దామోదర్‌రెడ్డి, కిన్నెర ఆనంద్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కారేపల్లి: సమ్మేళనంలో విద్యార్థులు, గురువులు


పెనుబల్లిలో..

కారేపల్లి: కారేపల్లి హైస్కూల్ 2002–03 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 20 ఏళ్ల తర్వాత తమ మిత్రులంతా ఒక్కచోట కలవటంతో హైస్కూల్ ప్రాంగణమంతా సందడి సందడిగా మారింది. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు చావ రామయ్య, ఉపాధ్యాయులు రేబాక, ఝాన్సీ, సత్యనారాయణ, బ్రహ్మారెడ్డి, సీహెచ్ ఉపేందర్, బాసు, పీఈటీ శ్రీనివాసరావు, ఉమా, పూర్వ విద్యార్థులు చారువాక, నాగరాజు, శోభన్, కృష్ణకుమార్, మధు, రామ్‌చందర్, రవి, జగదీష్, రవీందర్, పట్టాభి, లింగయ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : పెనుబల్లి మండల పరిధిలోని వీయం బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988–89 విద్యా సంవత్సరం బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.

క్రీడలతో ఐకమత్యం


చింతకాని: పోటీలను ప్రారంభిస్తున్న మల్లు నందిని

చింతకాని: క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని తెలిపారు. మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భట్టివిక్రమార్క పేరుతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. సర్పంచ్‌లు లింగం రేణుక, షేక్ గౌషాబీ, ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, లింగం రాంబాబు, నాయకులు నాగసూరారెడ్డి, బ్రహ్మారెడ్డి, కూరపాటి రాము, వంగూరి రమేష్, ఆదామ్‌సాహెబ్ పాల్గొన్నారు.

బోనకల్: ఈ నెల 10 నుంచి మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో నిర్వహించే 9 మండలాల స్థాయి కబడ్డీ, క్రికెట్ పోటీల పోస్టర్లను మల్లు నందిని ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు కందుల పాపారావు, మరీదు చిన్న ముత్యాలు, మరీదు వీరబాబు, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం


కల్లూరు: ఆర్థికసాయం చేస్తున్న క్రీడాకారులు

కల్లూరు: మండల పరిధిలోని కిష్టయ్యబంజర్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు బానోత్ ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరగడంతో తోటి క్రీడాకారులు ఆదివారం రూ.40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, క్రీడాకారులు పరుచూరి రమేష్, తడికమళ్ల నరసింహారావు, చెన్నూరి అశోక్, భూక్యా మొరళీకృష్ణ, రాజబోయిన వెంకీ, నలజాల హరీష్, మహేష్, సాయి మాధవ్, శివ, బొల్లం పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన మంచికంటి అంజయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు రూ.2 వేలు, 50 కిలోలు బియ్యం వితరణ చేశారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, డాక్టర్ మోహనరావు, నాయకులు శ్రీహరి, దర్గయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, పుల్లారావు, రామారావు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీసత్యసాయి సేవా మందిరంలో ఆదివారం ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ తిరుపతయ్య రోగులను పరీక్షించి సమితి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలరాణి, చీకటి వెంకటేశ్వరరావు, రామారావు, తనూజ, చంద్రరావు, నర్సింహారావు, శివాజీ పాల్గొన్నారు.

బోనకల్: మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, యంగల ఆనందరావు, అమర్‌నాథ్, పూర్ణచంద్, సుమన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి సంపూర్ణ సహకారం


క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: క్రీడల అభివృద్ధికి, యువతకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం సత్తుపల్లిలోని అయ్యగారిపేటరోడ్‌లో వీఆర్ క్రికెట్‌బాక్స్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు కాసేపు ఒక రికొకరు బ్యాటింగ్, బౌలింగ్ చేస్తూ అలరించారు. నిర్వాహకులు జనకనూరి విరించి, శ్రీనివాసరాజు, శైలజలను అభినందించారు. యువతలోని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవటానికి ఇలాంటి ఆడిటోరియంలు అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పీఓ ఎస్.వెంకటాచారి, సీతారావమ్మ, ఆర్‌బీపీ రాజు, శ్రీకాంత్, ఇందిర, బి.మధుసూదన్‌రాజు, శ్యామకృష్ణ, మాధవి, చల్లగుళ్ల నర్సింహారావు, గాదె చెన్నకేశవరావు, ఎండి కమల్‌పాషా, గోలి శ్రీనివాసరెడ్డి, పింగళి సామేలు, సరోజిని, కుమారి పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని తల్లాడ, మిట్టపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి పర్యటించారు. మిట్టపల్లి చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్‌రావు, పైడిపల్లి రవి, దగ్గుల నాగిరెడ్డి, గోవిందు శ్రీను, వడ్డే రామారావు, వీరారెడ్డి, యర్రి నరసింహారావు, కాపా రామారావు, వేమిశెట్టి నాగన్న, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కేతేపల్లి భాస్కర్‌రావు, శ్రీనువాసరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ


వైరా: అక్షింతలను తీసుకుపోతున్న మహిళలు

వైరా: అయోధ్యలో రామమందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య రామమందిరంలో విశిష్ట పూజలు అందుకున్న అక్షింతలు ఆదివారం వైరాలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు ప్రతి ఇంటి వద్ద హారతులు ఇచ్చి అక్షింతలు స్వీకరించారు. అనుమోలు కుమారి,మంజుల, కౌన్సిలర్ మాదినేని సునీత, వాసవి, అన్నపూర్ణ, భారతి, జానకి, రాజ్యలక్ష్మి, జ్యోతి, శ్రావణి పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో వివిధ గ్రామాలకు చెందిన ఆలయ కమిటీలకు అక్షింతలను పంపిణీ చేశారు. ఆలయాలలో పూజలు నిర్వహించి ఇంటింటికి పంపిణీ చేయాలని అర్చకులు సూచించారు.

మధిరరూరల్: మండలంలోని ఆత్కూరు గ్రామంలో సర్పంచ్ అబ్బూరి సంధ్యారామకృష్ణ ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. అబ్బూరి పవన్, మీనుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.


బోనకల్: ముష్టికుంట్ల రామాలయంలో..


మధిరరూరల్: అక్షింతలతో శోభాయాత్ర..

త్వరగా ఆన్‌లైన్ చేయాలి

ఏన్కూరు: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరుగ్యారంటీల దరఖాస్తు ఆన్‌లైన్ పక్రియ త్వరగా పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ అప్పారావు కోరారు. స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో జరుగుతున్న ఆన్‌లైన్ పక్రియను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, తుమ్మలపల్లి కృష్ణ ఉన్నారు.


ఏన్కూరు: ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ అప్పారావు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 17,270 మంది పేదలు ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు చేసుకున్నట్టు ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు తెలిపారు. 34మంది డేటా ఎంట్రీ ఆపరేటర్‌లతో ఆన్‌లైన్ ప్రక్రియను ఈనెల 15వ తేది వరకు పూర్తి చేస్తామన్నారు. తహసీల్దార్ ఉషాశారద, సూపరింటెంట్ ఎ.వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వేణు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని 22 గ్రామాలకు సంబంధించి ప్రజాపాలన గ్రామసభలలో వచ్చిన 16 వేల దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలలో ఆన్‌లైన్ చేస్తున్నట్లు తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ అశోక్ తెలిపారు. 30 మంది డేటా ఆపరేటర్‌లను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల ఆన్‌లైన్ తీరును ఎంపీడీఓ, తహసీల్దార్‌లు పర్యవేక్షిస్తున్నారు.


ఎర్రుపాలెం: ఐకేపీ కార్యాలయంలో..


బోనకల్: మండల పరిషత్ కార్యాలయంలో..